
..నేటి నిపుణలో..
- మానవ చెవి వినగలిగే పౌనఃపున్య సామర్థ్యం?
- మినిమేటా మొదట ఏ దేశంలో గుర్తించారు?
- మండల్ కమిషన్ గుర్తించిన బీసీ కులాల సంఖ్య
- సమాన పనికి సమాన వేతనం అనేది?
- లోకాయుక్తను ఎవరు తొలగిస్తారు?

నమస్తే తెలంగాణ
మన రాష్ట్రం మన పత్రిక
NAMASTE TELANGANA



గురువారం THURSDAY 2.11.2023 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4+16/12 Pages: 14 +4+16/12 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 148 ‖ వెల (Price) రూ.6.50

పంచమి

గురువారం, సూర్యోదయం: 6-15, సూర్యాస్తమయం: 5-44. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శరద్ రుతువు ఆశ్వయుజ మాసం కృష్ణ పక్షం తిథి: పంచమి రాత్రి 9-53 వరకు. నక్షత్రం: ఆరుద్ర తెల్లవారుజామున 5-56 వరకు. వర్జ్యం: పగలు 1-29 నుంచి పగలు 3-11 వరకు. రాహుకాలం: పగలు 1-25 నుంచి పగలు 1-51 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-04 నుంచి ఉదయం 10-50 వరకు. అమృతకాలం: ఉదయం 7-23 నుంచి ఉదయం 9-04 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline

# కన్నడ కాంగ్రెస్‌లో కుర్చీలాట

కుక్కతోక వంకర సామెత కర్ణాటకలో మరోమారు రుజువవుతున్నది. ముఖ్యమంత్రుల్ని దింపడానికి శాంతి భద్రతల సమస్య సృష్టించేందుకు సైతం వెనుకాడదని పేరున్న కాంగ్రెస్ పార్టీలో పీత రాజకీయం మొదలైంది. కర్ణాటక కాంగ్రెస్‌లో రాజకీయ సంక్షోభం నెలకొన్నది.

అధికారంలోకి వచ్చి, ఒకటో కృష్ణుడు (సిద్దరామయ్య) గద్దె నెక్కి నాలుగు నెలలైనా గడవక ముందే అతన్ని దింపేందుకు రెండో కృష్ణుడు (శివకుమార్) క్యాంప్ రాజకీయం మొదలుపెట్టారు. అటు కరువు కష్టాలు.. ఇటు కరెంటు కోతలు.. బెంగళూరులో ట్రాఫిక్ సంక్షోభం.. అమలుకాని గ్యారెంటీల దుర్మార్గాలతో కన్నడిగులు ఒకవైపు సతమతమవుతుంటే, వారి బాధలపై ఏ మాత్రం దృష్టిపెట్టని రాష్ట్ర కాంగ్రెస్ పెద్దలు రాజకీయ క్రీడకు తెగబడ్డారు.

50 శాతం కమీషన్ల దందాలో వాటాలు తేలకేమో తెల్వదుగానీ.. ముఖ్యమంత్రిని దించడానికి ముఠాలు కడుతున్నారు. అధిష్ఠానం చెప్పినా సరే వినే ప్రసక్తేలేదని ధిక్కరిస్తున్నారు. తాజా పరిణామాలతో సిద్దరామయ్య ప్రభుత్వం పతనం అంచుకు చేరినట్టేనని ఇక దాని ఆయుష్షును వేళ్లమీద లెక్కబెట్టవచ్చని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. ఒకవైపు కర్ణాటకను కకావికలం చేస్తున్న అక్కడి కాంగ్రెస్ నాయకులు తగుదునమ్మా అని తెలంగాణకు వచ్చి నీతులు చెప్పడం నివ్వెరపరుస్తున్నది.

కాంగ్రెస్‌కు ఎందుకు ఓటేశామా? అని ఇప్పటికే తలపట్టుకుని కూర్చున్న కన్నడవాసులు తాజా పరిణామాలతో అవాక్కవుతున్నారు. ఇదేం పార్టీ, ఇదేం రాజకీయం.. అని విస్తుపోతున్నారు. తమ పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడ్డట్టు అయ్యిందని ఆక్రోశిస్తున్నారు.

## ముఠాల కొట్లాట.. క్యాంప్ రాజకీయం
## సంక్షోభంలో సిద్దరామయ్య సర్కార్



- చెక్ పెట్టుకొంటున్న సిద్ధరామయ్య, డీకే
- సీఎం మార్పుపై కన్నడనాట ఊహాగానాలు
- కార్పొరేషన్ చైర్మన్ల నియామకాలపై లొల్లి
- ఇరు వర్గాల మధ్య తీవ్ర విభేదాలు
- తెలంగాణ ఎన్నికల ప్రచారంలో డీకే
- మైసూర్‌లో మంత్రి సతీశ్ క్యాంప్ యత్నం
- అధిష్ఠానం బుజ్జగించడంతో వెనక్కి
- ఈసారి క్యాంప్ తప్పదని పార్టీకి అల్టిమేటం
- ఆగమేఘాలపై బెంగళూరుకు కేసీ, సూర్జేవాలా
- సీఎం, డిప్యూటీ సీఎంతో ఏకాంత చర్చలు
- హద్దుమీరితే చర్యలు ఉంటాయని హెచ్చరిక

బెంగళూరు, నవంబర్ 1/స్పెషల్ టాస్క్‌బ్యూరో (నమస్తే తెలంగాణ): కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షోభంలో పడింది. గత మేలో పార్టీ అధికారంలోకి వచ్చీరాగానే నేతల మధ్య మొదలైన కుమ్ములాటలు, అంతర్గత విభేదాలు ఇప్పుడు తారాస్థాయికి చేరుకొన్నాయి. రాష్ట్ర ప్రభుత్వంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలు, కార్యకర్తలు ఇలా ప్రతీ ఒక్కరూ సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం, కేపీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ అనే రెండు వర్గాలుగా చీలిపోయారు. ఒకరిపై ఒకరు.. ఎత్తులకు పైఎత్తులు వేసుకొంటున్నారు. వ్యూహ ప్రతివ్యూహాల్లో మునిగితేలుతున్నారు. వెరసి ఆరు నెలల కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం దిన దిన గండం నూరేండ్ల ఆయుష్షు మాదిరిగా తయారైంది. 'బీజేపీ 40 శాతం కమీషన్ రాజ్' సర్కారును దించి కర్ణాటక పగ్గాలు చేపట్టిన కాంగ్రెస్‌కు తొలిరోజు నుంచే అంతర్గత కుమ్ములాటల బెడద మొదలైంది. సీఎంగా ఎవరిని నియమించాలన్న విషయంలో అధిష్ఠానం తాత్సారం చేయడం, సిద్ధరామయ్య, డీకే వర్గాలు తమ › 10వ పేజీలో

# దళితులపై దాడులకు మోదీదే బాధ్యత



ఇల్లందు ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన అశేష జనవాహినికి అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్



ఇవాళ పెడబొబ్బలు పెట్టే మూడు రంగుల జెండాలు, ఎర్రెర్ర జెండాలు, పచ్చరంగుల జెండాలు దళితులకు ఏం జేసినై? గుండెమీద చెయ్యేసి ఆత్మవిమర్శ చేసుకోవాలె. ఏ జెండా ఏం చేయలె.. దళితులను ఓటు బ్యాంకుగా వాడుకున్నరు. ప్రధాని మోదీకి ప్రైవేటైజేషన్ పిచ్చి పట్టుకున్నది. విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు, రైల్వేలు అన్నీ ప్రైవేటీకరణ చేస్తున్నారు. చివరికి ఈ దేశాన్ని ఏం చేస్తారో!


-సీఎం కేసీఆర్

## ఉత్తరాది రాష్ట్రాల్లో దళితులపై దాడులు.. ప్రధాని రాష్ట్రంలోనే తీవ్రమైన వివక్ష
## ఇది ప్రజాస్వామ్యమా?.. తెలంగాణలో మాత్రమే దళితుల అభ్యున్నతి
## ప్రధాని మోదీకి ప్రైవేటీకరణ పిచ్చి పట్టింది.. పీఎస్‌యూలను అమ్మేస్తున్నరు

- కాంగ్రెస్‌కు ఓటేస్తే దళారుల రాజ్యమే..
- వ్యక్తుల మధ్య కాదు.. పార్టీల మధ్యే పోటీ
- ఏ పార్టీ ఏం చేసిందో ప్రజలు ఆలోచించాలి
- ఎన్నికల కోసం బీఆర్ఎస్ ఏ పథకమూ పెట్టలేదు
- సబ్బండ వర్ణాల వికాసం కోసమే పనిచేశాం

› 4

- బీఆర్ఎస్‌ను గెలిపించాల్సిన బాధ్యత దళితులదే
- సీతారామ పూర్తయితే ఖమ్మం జిల్లాకు కరువుండదు
- గోడ గడియారాలకు ఆత్మగౌరవం తాకట్టు పెట్టొద్దు
- బీఆర్ఎస్ పార్టీతోనే సుస్థిర అభివృద్ధి.. సంక్షేమం
- సత్తుపల్లి, ఇల్లందు సభల్లో ముఖ్యమంత్రి కేసీఆర్




# బీఆర్ఎస్‌కు 75 సీట్లు

- 41 శాతం ఓట్లు..కేసీఆర్‌కు పోటీ కరువు
- కాంగ్రెస్‌కు 36 సీట్లే.. బీజేపీకి సింగిల్ డిజిట్
- 'జనతా కా మూడ్' సంస్థ సర్వేలో వెల్లడి
- కాంగ్రెస్ పార్టీకి కుమ్ములాటలతోనే సరి
- సర్వేలో అభిప్రాయం వ్యక్తంచేసిన ప్రజలు

హైదరాబాద్, నవంబర్ 1 (నమస్తే తెలంగాణ): అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు మళ్లీ బీఆర్ఎస్‌కే పట్టం కట్టబోతున్నారు. అత్యధిక సీట్లు గెలుచుకొని గులాబీ పార్టీ ప్రభంజనం సృష్టించబోతున్నదని మరో సర్వే సంస్థ తేల్చి చెప్పింది. రాష్ట్రంలో త్వరలో జరిగే ఎన్నికల్లో ఏ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయి? గెలుపెవరది? అనే అంశంపై 'జనతా కా మూడ్' అనే జాతీయ సంస్థ రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 1 నుంచి అక్టోబర్ 20వ తేదీ వరకు సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో ప్రతి నియోజకవర్గం నుంచి సుమారు వెయ్యి మంది చొప్పున మొత్తం 1.20 లక్షల ఓటర్ల అభిప్రాయాన్ని సేకరించింది. ఈ సర్వే ఫలితాన్ని ఆ సంస్థ వ్యవస్థాపకుడు భాస్కర్ సింగ్ బుధవారం ఢిల్లీలో విడుదల చేశారు. ఈ సర్వేలో రాష్ట్రంలోని అత్యధిక మంది ఓటర్లు బీఆర్ఎస్‌కే జై కొట్టినట్టు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై, సీఎం కేసీఆర్ పాలనపై ప్రజలు నమ్మకంగా ఉన్నారని తేలింది. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని, తమకు మరింత మేలు జరగాలంటే మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే రావాలని ఆకాంక్షిస్తున్నట్టు వెల్లడైంది. జనతా కా మూడ్ సంస్థ చేపట్టిన సర్వేలో బీఆర్ఎస్ పార్టీ 72-75 సీట్లు గెలుచుకోబోతున్నదని తేలింది. తద్వారా తెలంగాణలో › 11వ పేజీలో

## అమెరికాలో ఖమ్మం యువకుడిపై దాడి

- పబ్లిక్ జిమ్‌లో కత్తితో పొడిచిన దుండగుడు
- వరుణ్‌రాజ్‌కు తీవ్ర గాయాలు.. సీరియస్
- స్పందించిన మంత్రులు కేటీఆర్, అజయ్‌కుమార్
- బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ

› 10

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE
Vencobb CHICKEN
Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates
Eggs Retail Rate ₹ 68 per dozen
Ex Farm Live Bird kg 104
Dressed with Skin kg 183
Retail Live Bird kg 126
Skin Less kg 208
Conditions Apply
Issued in the interest of consumers



## వాణిజ్య సిలిండర్‌పై రూ.101.5 వడ్డన

- నెల వ్యవధిలో రెండోసారి ధరల పెంపు
- పలు ప్రాంతాల్లో 2 వేలకు చేరిన ధర
- తగ్గింపు రూ. 257.. పెంపు రూ. 310
- ఇదీ కేంద్రంలోని బీజేపీ సర్కారు లెక్క
- పరోక్షంగా సామాన్యులకే ధరాఘాతం

› 10

## రెండున్నరేండ్ల గరిష్ఠానికి నిరుద్యోగం

- అక్టోబర్‌లో నిరుద్యోగిత రేటు 10.05%
- 30 రోజుల్లోనే మూడు శాతం పెరుగుదల
- సీఎంఐఈ తాజా నివేదికలో బహిర్గతం



› 10



## ఆల్‌టైం కనిష్ఠానికి పడిన రూపాయి

- ఇంట్రాడేలో 83.35 వద్దకు కరెన్సీ
- ద్రవ్యలోటు, ఇన్‌ఫ్రా, పీఎంఐ డటా దెబ్బ

› 13

- మూగ బాసలో ఎంత మమకారమో..



అది జయశంకర్ భూపాలపల్లిలోని సింగరేణి టీ-2 క్వార్టర్స్. బుధవారం మధ్యాహ్న సమయం. బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోరుతూ స్థానిక నేతలు ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నారు. అక్కడే 749 క్వార్టర్స్‌లో ఉంటున్న యువతి దగ్గరికి వారు చేరుకున్నారు. ఆమె పేరు సృజన. 25 ఏండ్ల వయసు. దివ్యాంగురాలు.. చెవులు వినిపించవు.. మాటలు రావు. నీ ఓటు ఎవరికి అని బీఆర్ఎస్ నేతలు సైగలతో ఆమెను అడిగారు. వెంటనే సృజన ఆప్యాయంగా గోడపై ఉన్న కేసీఆర్ పోస్టర్ చెంతకు వెళ్లి సంతోషంగా ఆయన బొమ్మను చూపించింది. అసహాయురాలైన తనకు నెలనెలా రూ.4వేల పింఛన్ ఇస్తున్న సీఎం కేసీఆర్‌పై తన మమకారం చాటుకున్నది. కారుగుర్తుకు ఓటు వేస్తానని సైగలతో చెప్పింది. ఈ దృశ్యం అక్కడున్న వారందరినీ కదిలించింది. -కృష్ణకాలనీ

# ఓయూ విద్యార్థులు అడ్డా మీది కూలీలు!

- చిల్లర ఖర్చులు ఇస్తే ఏదైనా చేస్తారు
- తార్నాక బార్‌లో బీర్ తాగి అరుస్తరు
- వాళ్లకు ఓ సిద్ధాంతం అనేది లేనేలేదు
- దారుణంగా అవమానించిన రేవంత్
- ఓ చానల్ ఇంటర్వ్యూ వ్యాఖ్యలు వైరల్
- ఉస్మానియా వర్సిటీ ఉద్యమ పురిటిగడ్డ అన్న సంగతి మరిచి ప్రేలాపనలు
- రేవంత్ వెంటనే క్షమాపణలు చెప్పాలి.. లేదంటే మా సత్తా ఏంటో చూపిస్తాం
- కాంగ్రెస్‌కు విద్యార్థి లోకం వార్నింగ్

› 7